
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక
తెలంగాణ జీవగడ్డ పేపర్, చానల్‌లో పనిచేయుటకు జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు, మండల రిపోర్టర్స్ కావలెను. ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి 7993613224



ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , గురువారం 19-03-2026 సంపుటి :02 సంచిక : 160 పేజీలు :04 వెల : 3.00


## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి



2 లో

### వేం నరేందర్ రెడ్డికి ఖర్గే, కేసీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 17 : తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్ సూచించారు. మంగళవారం ఢిల్లీలోని రాజాజీ మార్గ్‌లో ఖర్గేను ఆయన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కలిశారు. వేం నరేందర్ రెడ్డిని ఖర్గేకు పరిచయం చేశారు.




## ఇకపై ఆ ఇంక్రిమెంట్ రద్దు

# టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం

హైదరాబాద్, మార్చి 18: ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిగ్ షాక్ ఇచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి.. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది.ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

## ఎంపీ పుట్టా మహేశ్ అంశంపై

# స్పందించిన సీఎం రేవంత్



న్యూఢిల్లీ, మార్చి 18: మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారించడానికే ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. 2028లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగవన్నారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమేనని పేర్కొన్నారు.అంతకముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఇటీవల ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని వారికి పరిచయం చేశారు. ఈ పర్యటనలో రేవంత్‌తో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# నిన్ను చంపేస్తాం



## రాజాసింగ్‌కు ఆగంతకుల బెదిరింపు

హైదరాబాద్, మార్చి 18: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపు లేఖ రావడం భాగ్యనగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. గతంలో కూడా ఆయనకు పలుమార్లు అంతర్జాతీయ నంబర్ల నుంచి, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈసారి తేదీని (ఈనెల 27) స్పష్టంగా పేర్కొంటూ లేఖ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు

2 లో

# రింగ్ మాస్టర్లుగా అధికారులు

## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 18: ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



2 లో

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ | డిజిటల్ పత్రిక

జనరల్ న్యూస్

గురువారం
19.03.2026



# రింగ్ మాస్టర్లుగా అధికారులు-కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 18: ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి?' అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పై విరుచుకుపడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు



ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను.. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై సభలో మంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఈడీ ఐప్యాక్ దాడుల్లో జోక్యం




**మమతా బెనర్జీని మందలించిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ: కోల్‌కతాలోని ఐ-ప్యాక్ కార్యాలయంపై ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు జరిపిన సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ  జోక్యం చేసుకోవడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇది హర్షించదగిన పరిణామం కాదని పేర్కొంది. ఇలాంటి అసాధారణ పరిస్థితుల్లో కేంద్ర ఏజెన్సీని ఎలాంటి పరిష్కారం లేకుండా వదిలేయవచ్చా అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. మమతాబెనర్జీ జోక్యంపై ఈడీ వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఎన్వి అంజారియాతో కూడిన ధర్మాసనం బుధవారంనాడు విచారణ జరిపింది.'రేపటి రోజు ఇలాంటి రైడ్స్ జరిగినప్పుడు మరో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటే పరిస్థితి ఏమిటి? ఈడీని ఎలాంటి పరిష్కారం లేకుండా వదిలేయవచ్చా?' అని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. ఎలక్షన్ కన్సల్టెన్సీ ఐ-ప్యాక్ అధిపతి ప్రతీక్ జైన్ నివాసంపై దాడుల సందర్భంగా ముఖ్యమంత్రి చర్యలను ఈడీ తన పిటిషన్‌లో తప్పుపట్టింది. ప్రతీక్ జైన్ నివాసం నుంచి ల్యాప్‌ట్యాప్, ఫోన్, పలు డాక్యుమెంట్లు తీసుకుని ఆమె వెళ్లిపోవడం పూర్తిగా అధికార దుర్వినియోగమే అవుతుందని పేర్కొంది. ముఖ్యమంత్రితో పాటు అమెతో ఉన్న అధికారులపై పోలీసు కేసు నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరింది. కాగా, ఈ కేసు విచారణను మార్చి 24వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.బొగ్గు కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో భాగంగా జనవరి 8న ప్రతీక్ జైన్ కార్యాలయంపై ఈడీ దాడులు జరిపింది. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ హుటాహుటిన అక్కడికి రావడం, ఆయన నివాసం నుంచి ఒక ల్యాప్‌టాప్, ఫోన్, పలు ఫైళ్లు తీసుకుని వెళ్లిపోవడంతో హైడ్రామా చోటుచేసుకుంది. మమతా బెనర్జీ చర్యలను ఈడీ తప్పుపట్టింది. ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. అయితే ఈడీ దాడులు రాజ్యాంగ విరుద్ధమని మమతా బెనర్జీ తప్పుపట్టారు. అసెంబ్లీ ఎన్నికల వేళ తమ పార్టీ రాజకీయ వ్యూహం, అభ్యర్థుల జాబితా, రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకే ఈడీతో ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. టీఎంసీ పార్టీ హార్డ్‌డిస్క్‌ను తీసుకునేందుకు ఈడీ అధికారులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాగా, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనున్నాయి.

# ప్రేమ మాతో, పెళ్లి మోదీతో

**రాజ్యసభలో ఖర్గే ఆసక్తికర  వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే  బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు.దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది.కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసుకున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్‌లు ఉండవు: మోదీరాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి

న్యూఢిల్లీ, మార్చి 17 : తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి(సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్ సూచించారు. మంగళవారం ఢిల్లీలోని రాజాజీ మార్గ్‌లో ఖర్గేను ఆయన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కలిశారు. వేం నరేందర్ రెడ్డిని ఖర్గేకు పరిచయం చేశారు. తొలుత.ఇందిరా భవన్‌లో కేసీ వేణుగోపాల్‌కు వేంను పరిచయం చేశారు. రాజ్యసభ సభ్యుడిగా తనదైన ముద్ర వేయాలని వేం నరేందర్ రెడ్డికి ఖర్గే, కేసీ సూచించారు. రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ఖర్గే, కేసీలకు వేం నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఖర్గేతో సీఎం రేవంత్, మహేశ్ గౌడ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో తాజా రాజకీయాలు, బడ్జెట్ సమావేశాలపై ఖర్గేతో చర్చించినట్లు తెలిసింది. కాంగ్రెస్ పెద్దలను కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్ ఉన్నారు. కాగా, బుధవారం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను సీఎం రేవంత్ కలిసే అవకాశం ఉంది. ఉదయ 10గంటల తర్వాత పార్లమెంట్ కు వెళ్లనున్న సీఎం.. అక్కడే కొందరు కేంద్ర మంత్రులతోనూ భేటీ అవుతారని సమాచారం.

# నిన్ను చంపేస్తాం



హైదరాబాద్, మార్చి 18: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపు లేఖ రావడం భాగ్యనగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. గతంలో కూడా ఆయనకు పలుమార్లు అంతర్జాతీయ నంబర్ల నుంచి, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈసారి తేదీని (ఈనెల 27) స్పష్టంగా పేర్కొంటూ లేఖ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈనెల 27వ తేదీలోగా రాజాసింగ్‌ను చంపేస్తామంటూ ఆగంతకులు ఆ లేఖలో హెచ్చరించినట్లు సమాచారం. ఇటీవల ఆయన చేసిన ప్రసంగాలతోనే ఈ బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజాసింగ్ చుట్టూ భారీ భద్రత ఉన్నప్పటికీ, ఇలాంటి లేఖలు రావడం ఆయన అనుచరుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.పోలీసుల విచారణ..ఈ లేఖ అందిన వెంటనే రాజాసింగ్ కార్యాలయ ప్రతినిధులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ లేఖ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పంపారు? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్ నివాసం, ఆయన వెళ్లే ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసే అవకాశం ఉంది.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక







# రోహిత్ అభిమానులకు
# అదిరిపోయే న్యూస్

స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 28 నుంచి ఈ క్యాష్ రిచ్ లీగ్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. తొలి మ్యాచ్ బెంగళూరు, హైదరాబాద్ జట్ల మధ్య జరగనుంది. ఇది ఇలా ఉంటే.. తాజాగా టీమిండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ అభిమానులకు అదిరిపోయే న్యూస్ ఒకటి వచ్చింది. ముంబై ఇండియన్స్ జట్టులో రోహిత్ స్థానం ఏమిటి అనే విషయంపై ఆ జట్టు హెడ్ కోచ్ మహేల జయవర్ధనే ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో రోహిత్ శర్మను 'ఇంపాక్ట్ ప్లేయర్'గా ఉపయోగించే ఆలోచన లేదని, అతను పూర్తిస్థాయి ఆటగాడిగా గ్రౌండ్‌లిలో ఉంటాడని జయవర్ధనే స్పష్టం చేశాడు. ఇటీవలి కాలంలో రోహిత్ టీ20 క్రికెట్ ఆడనందున, అతడిని ఎలా ఉపయోగించుకోవాలని యోచిస్తున్నారని మీడియా అడగ్గా.. ' రోహిత్ శర్మ బాగా కష్టపడుతున్నాడు. గత వారం రోజులుగా తన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి చాలా సాధన చేశాడు. శిక్షణా శిబిరం తొలి రోజే మాతో చేరిన అతను నెట్స్‌లో చాలా బాగా ఆడాడు. కొత్త తరం రోహిత్‌లా, మరింత ఫిట్‌గా, ఎంతో నిబద్ధతతో కనిపించాడు. కాబట్టి, అతనే జట్టును నడిపించాలని మేము ఎదురుచూస్తున్నాం' అని తెలిపాడు.'గతేడాది రోహిత్ శర్మ చిన్న చిన్న గాయాలతో బాధపడ్డాడు. అందుకే అతడిని మేము ఇంపాక్ట్ ప్లేయర్ గా ఉపయోగించాము. మైదానంలో ఉన్నా లేకపోయినా అతడి ప్రభావం జట్టుపై కచ్చితంగా ఉంటుంది. కానీ ఈ ఏడాది సీజన్‌లో మాత్రం రోహిత్‌ను కచ్చితంగా ఎక్కువ సమయం మైదానంలోనే ఉంచుతాం. అయితే జట్టులో ఎక్కువ మంది ఆల్‌రౌండర్లు ఉన్నందున.. మ్యాచ్ పరిస్థితుల బట్టి ఇంపాక్ట్ ప్లేయర్‌ను రోటేట్ చేస్తాం' అని జయవర్ధనే పేర్కొన్నాడు. ఈ ఏడాది సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్‌లో మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది.



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక
జనరల్ న్యూస్
గురువారం
19.03.2026








# మరోసారి విజయ్ సేతుపతి, మణిరత్నం

కోలీవుడ్‌లో మరో సెన్సేషన్ కాంబినేషన్ సెట్ అయింది. హీరో విజయ్ సేతుపతి అప్ కమింగ్ ప్రాజెక్ట్ గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ విషయాన్ని పంచుకున్నాడు. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నంతో కలిసి ఒక లవ్ స్టోరీ చేయబోతున్నట్టు కన్ఫర్మ్ చేశాడు. ఈ న్యూస్ విజయ్ సేతుపతి ఫ్యాన్స్‌కే కాకుండా సినిమా ప్రియులకూ సర్ప్రైజ్‌గా మారిందిమణిరత్నంతో విజయ్ సేతుపతి గతంలో 'నవాబ్' సినిమా చేశాడు. తాజాగా తన అప్ కమింగ్ ప్రాజెక్టుపై మరికొన్ని ఆసక్తికర విషయాలు కూడా వెల్లడించాడు. దాని ప్రకారం మణిరత్నం ఈ ప్రాజెక్ట్‌కు యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్‌ను తీసుకోబోతున్నాడట. మూడు దశాబ్దాలుగా మణిరత్నం ఎక్కువగా ఎ.ఆర్. రెహ్మాన్‌తోనే కలసి పని చేశాడు. ఇప్పుడు సంగీతంలో సరికొత్త ప్రయోగాలు చేయాలని ఆయన ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ లో అభ్యంకర్ పేరు వినిపిస్తున్నప్పటికి రెహమాన్ నే ఫైనల్ చేసినట్లు టాక్ నడుస్తోంది. త్వరలోనే అధికార ప్రకటన వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది.డాన్సింగ్ సెన్సేషన్ సాయి పల్లవి ఈ రొమాంటిక్ డ్రామాలో హీరోయిన్‌గా నటించనుంది. ఈ చిత్రాన్ని మణిరత్నం సొంత బ్యానర్ మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. షూటింగ్ సమ్మర్‌లో మొదలు పెట్టాలని భావిస్తున్నారు. ఈ సూపర్ కాంబినేషన్ ఎలా ఉంటుందో అని సినిమా ప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

